ఓంశ్రీ గురుభ్యోనమః

# శ్రీశ్రీశ్రీ ఖాదరార్య శతకమను
# వేదాంత కంద పద్యములు, అమృతవాక్కులు

## శ్రీశ్రీశ్రీ బృహద్వాశిష్ట గురుపరంపర మహాత్ములు
## జగద్గురువు శ్రీ మదచల పరిపూర్ణ పరబ్రహ్మ
## స్వరూపులగు శ్రీశ్రీశ్రీ సుబ్బదాసు
## యోగీంద్రులవారి దివ్యరచన

## నైమిశారణ్య ఆశ్రమము
### మేళ్ళచెరువు
**పీలేరు మండలం, చిత్తూరు జిల్లా**

# పరమగురువు
# శ్రీశ్రీశ్రీ సుబ్బదాసుయోగీంద్రుల వారి ఆశ్రమము
# ప్రారంభ
# సందర్భముగా (28-08-2019)
# ప్రచురించబడినది

ప్రచురణ :

**నైమిశారణ్య ఆశ్రమం**

**మేళ్ళచెరువు**

**పీలేరు మండలం, చిత్తూరు జిల్లా**

**వెల : రూ. 50/-**

ముద్రణ :

**విజయవాణి ప్రింటర్స్**


**చౌడేపల్లె - 517 257**

**చిత్తూరు జిల్లా**




జగద్గురువు శ్రీశ్రీశ్రీ ఖాదర్ భగవాన్ స్వాములవారు

బద్వేల్



**జగద్గురువు**
**శ్రీశ్రీశ్రీ సుబ్బదాసుయోగీంద్రుల వారు**
**మన్నూరు, రాజంపేట**



జగద్గురువు
శ్రీ.శ్రీ.శ్రీ కేశవానందయోగిచంద్రుల వారు
తిరుపతి

ॐ

1. శ్లో॥ గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుదేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురవేనమః

2. శ్లో॥ అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరం
తత్పదం దర్శనం యోగం తస్మైశ్రీ గురవేనమః

3. శ్లో॥ బ్రహ్మానందంపరమ సుఖదం కేవలం జ్ఞానమూర్తిం
విశ్వాతీతం గగన సదృశం తత్వమశ్యాధి లక్ష్యం
ఏకం నిత్యం విమలమచలం సర్వధీ సాక్షిభూతం
భావాతీతం త్రిగుణరహితం సద్గురుం తం నమామి

4. నీపాదకమల సేవయు
నీ పాదార్చకులతోడి నెయ్యమును, నితాం
తాపార భూతదయయును
దాపసమందార నాకు దయసేయఁగదే

5. శ్రీ గురుభ్యోనమో యని ఒక్కసారి
చక్కగా పలికిన లెక్కలేని
కోటిజన్మాల పాపంబు కాలిపోదే
కల్పనాతీత యోగాత్మ కేవలాత్మ

ఓమ్ మంగళం గురుదేవాయ మహనీయ గుణాత్మనే।
సర్వలోకశరణ్యాయ సాధురూపాయ మంగళమ్॥
మంగళం శ్రీ కురుక్షేత్ర రణక్షోణి విహారిణి
పార్థసారథి రూపాయ గీతాచార్యాయ మంగళం
మంగళం శ్రీ పుంశామోహన రూపాయ పుణ్య శ్లోకాయ,
చక్రవర్తి తనూజాయ సార్వభౌమాయ మంగళం

ఓం అసతోమా సద్గమయ! తమసోమా జ్యోతిర్గమయ!
మృత్యోర్మా అమృతంగమయ॥
ఓం సహనావవతు! సహనౌభునక్తు
సహవీర్యం। కరవావహై। తేజస్వినావదీతమస్తు
మా విద్విషావహై
ఓం పూర్ణమదః పూర్ణమిదం! పూర్ణాత్పూర్ణ ముదచ్యతే!
పూర్ణశ్చ పూర్ణమాదాయ! పూర్ణమేవా వశిష్యతే!
ఓం శాంతిః శాంతిః శాంతిః

శ్రీ గురుభ్యోనమ:

## పీఠిక

మహాశయులారా!

ఈ చిన్న శతకము శ్రీమదచల పరిపూర్ణులును నాసర్ మస్తాన్ పీఠాధి కారులగు బద్వేల్ పురవాసులగు శ్రీహూసేన్ దాసుగారి పుత్రులగు శ్రీఖాదర్ మస్తాన్ షరీప్షా ఖాదిరియుల్గారి గారికి అంకిత మొనర్పబడినది. ఈ పొత్త మస్థిరమైన ప్రకృతి శోభలగు మలభూయిష్ట స్త్రీ పురుష దేహంబుల పవిత్రవంతమని వర్ణించు తదితర గ్రంథముల వలెగాక నిత్యమును నిర్గుణమును నిరుపాధి కంబునునగు పరబ్రహ్మ తత్వముదెలుపునదగుటంజేసి పెక్కు వంకరలచే నొప్పెడు వృక్షశాఖ యందుండెడు ఫలరసంబ సహ్యముగాని చందమున భాషా నైపుణ్యమంతలేకున్నను తత్వ నిర్ణయము బాగుగా నున్నది కాన ముముక్షువులకు సహకారి కాగలదు. ఈ గ్రంథకర్త పునరావృత్తి రాహిత్యం బొనర్చిన సద్గురు స్వాముల ఋణ విముక్తి కొరకై యుడుత భక్తివలె యీ గ్రంథమున తనకుగల గురుభక్తిని పూర్ణముగ వెల్లడించి కృతార్థుడయ్యె.

ఇట్లు,

సుబ్బదాసు, మన్నూరు

(రాజంపేట తాలూకా)

1. నన్నేలుటకుగదా నా తండ్రినీవవై శ్రీహుసేన్ బ్రహ్మకు
సుతుడువగుట। నాకు వైరాగ్యంబు నధిక మగుటకు
గదా వేంపల్లె గుహ నందొక యేడునుంట। నా మేలుకే
గదా నన్నుదండన జేసి రాగాది జాడ్యముల్ రాల
గొట్ట। నాకు పూర్ణబోధ నందించుటకు గదా తారక
సాంఖ్యమున్ తరచమనుట॥

గీ॥ పరము జూపించుటకు గదా పరమ పురుష రూపంబు
నరుని నెత్తితీవి నాదు కొరకు। ధరణి బద్వేలి
పురసాంద్ర దైవతీత। ధీవిశారద ఖాదరు దేశికేంద్రా॥

కం॥ శ్రీకరమై జగమునకు శు
భాకరమై భక్తులకు కృపాకరమగుచున్।
భీకర మాయానటనకు
నాకరమగు పరముదలతు ననిశము ఖాదర్॥ 1

కం॥ ఆధార చక్రమేనా
కాధారము గాగ వేయి హంసల చేతన్।
శోధించి పూజసేయుదు
బాధల మాన్పుమని విఘ్నపతినే ఖాదర్॥ 2

కం॥ వాణిన్ వనజాతాసను
రాణిన్ వీణానుజంత్ర రాజితరాగ।
శ్రేణిన్ పండితజన సు
శ్రోణిన్ శారద దలంతు సొంపుగ ఖాదర్॥ 3

కం॥ శరణంటి శుకుని తండ్రికి
శరణంటిని భాగవతుల చరణంబులకున్।
శరణంటి దాస వరులకు
శరణంటిని సత్కవులకు సతతము ఖాదర్॥ 4

కం॥ ఛందో గ్రంధములన నా
చందం బెరుగన్ కవిత్వ సరణియు నెరుగన్।
పొందగు నీదయను చిదా
నందంబిదియని వచింతు నవ్యయు ఖాదర్॥ 5

కం॥ ఏపొద్దెరుగను కావ్యము
నా పద్దున నీదుపదము నందినగురితో।
పాపాంతకంబటంచును
నీ పద్య శతంబు వ్రాయ నెంచితి ఖాదర్॥ 6

కం॥ పలికెడు విధ మెరుగను నే
పలికెంచెడు వాడనీవె పరమగురుడవై।
పలికింప బలికితిని నే
పలుకులుగా నట్టి పరమ పదవిని ఖాదర్॥ 7

కం॥ పొందుగ నాలోచింపక
కందము రచియింపగా సు కవులకెదగు నా।
చందము నెరుగను నీదయ
మందమతిని బలికినాడ సద్గురు ఖాదర్॥ 8

కం॥ శ్రీకరుడగు నీపైనను
ప్రాకటముగ బలికినాడ పద్యశతకమున్।
లోకాలోకము నీవె కృ
పాకర సద్గురువరేణ్య పరముడ ఖాదర్॥ 9

కం॥ పరుడు బృహద్వాశిష్టుడు
కరుణలరగ బ్రహ్మవిద్య గరిపెను రవికిన్
వరయాజ్ఞ వల్కిముని కా
దరమొప్పగ నతడుదెల్పె తద్గతి ఖాదర్॥ 10

కం॥ శ్రీరవిని యాజ్ఞవల్కియు
చేరియు ఘనసేవజేసి చిరకాలంబు।
న్నేరిచినట్టి సువిద్యను
శ్రీరాముని మామకిచ్చె శ్రీఘ్రమె ఖాదర్॥ 11

కం॥ మదిలేని జనకునింగని
మదిలో నుప్పొంగి శుకుడు మఱిమఱివేడ।
మదిమెచ్చి బోధజేసెను
సదమలమతి సద్గుణాఢ్య సద్గురు ఖాదర్॥ 12

కం॥ శుకయోగి పాదపద్మము
అకలుషమతి మదినినిల్పి యలసాంధీపుం।
డకలంక పదవిగాంచెను
సకలమునకు ప్రభుడవీవె సద్గురు ఖాదర్॥ 13

కం॥ పరుడగు సాందీపునికడ
కరిగియు కృష్ణుండు తత్వ మరసియుదానీన్।
సిరికెరుగ జేసెనంతట
పరమగుణోపేతనేత ప్రభుడగు ఖాదర్॥ 14

కం॥ శ్రీధరుని రమణీచేతను
శ్రీధరుడను శిష్యవరుడు చెలువందగ తా।
బాధలులేని సుమార్గము
సాధనమునగాంచె ముక్త సంగుడ ఖాదర్॥ 15

కం॥ శ్రీమంచుకొండ మస్తా
న్నామంబున బిలచుచుందు రా శ్రీధరునీన్।
నీమమున మంచుకొండను
కామాదులద్రుంచిముక్తి గాంచెను ఖాదర్॥ 16

కం॥ ఆ గురుదేవుని కరుణను
బాగుగా గాలాబుగురుడు బడసినబోధన్।
జాగును సేయక నిచ్చెను
వేగమె శ్రీనాసరయ్యకు వేడిన ఖాదర్॥ 17

కం॥ నాసరుదేవుని గొలిచియు
భాసురముగ సుందరమ్మ బడసినబోధ॥
యాసించిన సంసిద్ధికి
గాసినిమాన్పియునునిచ్చె కరుణను ఖాదర్॥ 18

కం॥ వేదియగునట్టి మోదిన్
పాదములను గొలచి శుద్ధ పరమునుగాంచెన్।
బాధనువిడచి హుసేనయ్య
వేధన సహితాంధకార విదళిత ఖాదర్॥ 19

కం॥ శ్రీకర బద్వేల్ పురమున
ప్రాకటముగ వెలసి యచల పరిపూర్ణుండౌ।
షేక్ హుసేన్ దాసునికిన్
జోకతో పుత్రుడవైన శుద్ధుడ ఖాదర్॥ 20

కం॥ జనకుని పద సేవనచే
తనే బ్రహ్మత్వంబునొంది ధరణీస్థలిలో।
ననుకడతేర్చగ నిట్టుల
మనుజత్వమునొందితీవు మాన్యుడ ఖాదర్॥ 21

కం॥ తిమ్మమ్మ తిమ్మయ్యలకును
నిమ్మహిలో గలిగిసుబ్బ డీతడనంగన్।
సమ్మతి యస్మద్కరుణచె
నెమ్మనమున నిన్నుగాంచ నేర్చితి ఖాదర్॥ 22

కం॥ గురుమూర్తే దిక్కనుచును
గురుమూర్తే దేవుడనుచు గురుహరియనుచున్।
గురుమూర్తే సకలంబని
గురుమూర్తివియైన నిన్ను గొల్చెద ఖాదర్॥ 23

కం॥ గురుదేవుడే పరమనుచును
గురుదేవుడే ముక్తిపదము గూర్చునటంచున్।
గురుదేవునికన్న నితః
పరమేదియు లేదటంచు బలికితి ఖాదర్॥ 24

కం॥ గురుడనగా పరమాత్ముడు
గురుడనగా సర్వసముడు గుర్తెగినచో।
గురుడే పరిపూర్ణంబగు
గురుడొసగునుగాదె పరమగురుడగు ఖాదర్॥ 25

కం॥ గురులకు గురుడై యెప్పుడు
తిరముగ నెందైనజూడ తీరములేకన్।
అరుగును తరుగును లేకను
గురుగుహ్యముగాని యచల గురుడవు ఖాదర్॥ 26

కం॥ తరియింతము మేమనుచును
గురుదెలియక గొనుగుచుండు గూబలతరమా।
అరమరలు లేకయుండెడి
పరిపూర్ణముగాంచ వట్టి భ్రమగద ఖాదర్॥ 27

కం॥ గురువధికంబంచును వర
గురుమూర్తియె పరమటంచు గొలచువారికిన్॥
మరుజన్మమేల కల్గును
మరుగౌ దురుమాన్యులగుచు మద్గురు ఖాదర్॥ 28

కం॥ గురునాజ్ఞ లేకనే తా
గురుడైధర సంచరించు గుణహీనుండున్।
మరుజన్మమందు నీచపు
పురుగై తాపుట్టుగాదె పుడమిని ఖాదర్॥ 29

కం॥ గురుకరుణ బడసియునునా
మరుగెరిగియు మరలవారి మఱచు కృతఘ్నున్
నఱకమున ద్రోతురంచును
గురుగీతలు తెల్పెగాదె గుర్తుగ ఖాదర్॥ 30

కం॥ ధరణీచక్రము నేలెడు
నరుడైనను సర్వశాస్త్రనైపుణయైనన్।
గురుమూర్తి కరుణలేకను
పరతత్వము గాంచలేడు పరుడౌ ఖాదర్॥ 31

కం॥ నాకన్న ఘనుడు లేడని
లోకమునకు చెప్పు కామలోలుడు ధరలో
నేనను పదమును దీసిన
లోకంబన నేది వట్టి లోలుత ఖాదర్॥ 32

కం॥ మానవజన్మమె ముక్తిని
కానగ సాధనమటంచు గనుగొనగవలెన్।
మానవుని మర్మమెఱిగిన
మానవుడే మాయద్రెంచు మద్గురు ఖాదర్॥ 33

కం॥ శ్రీహంస భావమెఱిగిన
శ్రీహంసే పలుకుచుండు చిత్తేననుచున్।
శ్రీహంస పుట్టువెఱిగిన
శ్రీహంసే ముక్తి నొసగు సిద్ధము ఖాదర్॥ 34

కం॥ ఇరుపదులు నొక్కవేయియు
నిరువుగ నిరుమూడుమార్లు నెరిగి తిరుగుటల్।
సరగున తెలసి భజించిన
మరువనియా ఘనులేమునులు మద్గురు ఖాదర్॥ 35

కం॥ మొదటాధారంబునగన
సదమలమగువిఘ్నపతికి శతములునారున్।
మదిబొందించి భజించిన
సదయాత్ముడు ముక్తి జెందు సద్గురు ఖాదర్॥ 36

కం॥ స్వాధిష్ఠ చక్రమందున
సాధించిన మనముతోడ సద్గురు కరుణన్।
వేధయయినారువేలా
వేధకు నొసగంగవలయు వేగమె ఖాదర్॥ 37

కం॥ శ్రీలక్ష్మీపతికి నార్వేల్
వాలాయముగాను నెరిగి వద్దికతోడన్।
పాలించుమనుచు జేయగ
తేలికగా తేటపడును తెలివై ఖాదర్॥ 38

కం॥ శ్రీగౌరిపతికి నెప్పుడు
వేగముతో హంసలారు వేలొసగినచో।
జాగేమి లేకతానే
బాగుగ పరమాత్మయగును పరముడ ఖాదర్॥ 39

కం॥ పరగంగ విశుద్దంబున
కరమరుదుగ జీవుడుండు కారణరూ పై
వరగురు కరుణతో తెలిసిన
పరసోహంబనుచువేయి పలుకును ఖాదర్॥ 40

కం॥ చక్కగ నాత్మకు మఱి నీ
వెక్కసమును నెల్లవీడి వేయినొసంగన్।
టక్కులు బాపెటి సద్గతి
చిక్కును రాయంచెరుంగ జేసితి ఖాదర్॥ 41

కం॥ భ్రూమధ్యంబున నుండియు
కామంబుల ద్రోయునట్టి ఘనుడగునీకున్।
ప్రేమించి వేయునొసగిన
కామితమును తీర్తుగాదె కరుణన్ ఖాదర్॥ 42

కం॥ హంసనగా వేరొక్కటె
హంసన తన అంతరాత్మ కర్ధంబగునా।
హంసనగా తన రూపమె
హంసనగా నీవునేనె యచలుడ ఖాదర్॥ 43

కం॥ ఇరువదినాలుగు తత్వము
లరయగ యీస్తూలదేహ మయ్యెను ధరలో।
మరణము తప్పదు నేరికి
పరము నెరుగకున్న నేమి ఫలమగు ఖాదర్॥ 44

కం॥ పదియును నేడును గూడియు
కదిలించుచున్న సూక్ష్మ కాయంబయ్యెన్।
ఇది తెలిసి దీనిరోసిన
వెదచిందెడు దేహమేది వేద్యుడ ఖాదర్॥ 45

కం॥ చిత్తము జ్ఞాతయుగూడియు
పొత్తుగ జన్మబునకును పుట్టుకయనుచున్।
చిత్తంబునం దెఱింగియు
విత్తనమని విడువవలదె వీరుడ ఖాదర్॥ 46

కం॥ దేహముల మూటికవ్వల
మోహంబులు లేనిజ్యోతి మురియుచునుండున్।
దేహముల మూటివిడచియు
పోహణతో జూడ దానీ బొందును ఖాదర్॥ 47

కం॥ అమనస్కంబన వేరా
యమనస్కము దానుగాదె యార్యులకరుణన్।
అమనస్కుడైనవాడే
యమనస్కంబైన బ్రహ్మ మగుగద ఖాదర్॥ 48

కం॥ పావనమగు దనరూపము
కావరమునువీడి గురుని గాంచుటకొరకై।
సేవయొనర్చుచు బొందిన
పావనమే జన్మమింక పరుడౌ ఖాదర్॥ 49

కం॥ ముక్తికి మాటలు మూడని
యుక్తిని గురుడెరుగజేయ నుడుగుబంధముల్
భక్తిని లేకను గాదిల
ముక్తిని తాబొందుటకును ముద్దుల ఖాదర్॥ 50

కం॥ పదునాలుగు లోకములై
కదలని పరమాత్మయుండు కారణరూపై।
వదలక దానిని పొందిన
మదిలో భ్రమలెల్లదొలగు మద్గురు ఖాదర్॥ 51

కం॥ తనువును మనమును ధనమును
వినయంబున గురునకొసగి వేడుకలలరన్।
తనలోనే దన్నుగాంచిన
ఘనమతిమంతునకు సాటి గలరే ఖాదర్॥ 52

కం॥ ముక్కలు మూటిని నేర్చుక
కుక్కలవలె తిరుగుచుంద్రు కుమతులు ధరలో।
చక్కని మార్గము తెలసిన
నిక్కెడుగుణ మెట్లు కలుగు నిజముగ ఖాదర్॥ 53

కం॥ తననిజము దనకు తెలియక
తనుతానే గురుడననుచు తర్కపరుండై।
ఘనులైనవారి దిట్టుచు
తనకూటికి శ్రమలబడుచు తథ్యము ఖాదర్॥ 54

కం॥ లోకమున భ్రమలవీడియు
లోకములను మీరి వెలుగు లోకాతీతున్।
లోకంటితోడ జూడగ
లోకంబులు నేలనిలచు లోలత ఖాదర్॥ 55

కం॥ తాననగ మేనుకాదని
మానసమున నెరుగవలయు మనుజుడుధరలో।
తాననసాక్షియు కాదే
మేననగా ముట్టుకాదె మేదిని ఖాదర్॥ 56

కం॥ తనుదానెరుగగ జాలని
మనుజుడు తాపత్రయాగ్ని మలమలమాడుచున్।
తనుదానుగాంచు పుణ్యుడు
తనుదానైయుండు తత్వతముడై ఖాదర్॥ 57

కం॥ బ్రహ్మవిదు నాత్మమహిమము
బ్రహ్మజ్ఞు కెరుకగాని పామరజనముల్।
బ్రహ్మయనంతరమైనను
బ్రహ్మంబని వానిగనరు పరముడ ఖాదర్॥ 58

కం॥ చనవలె సద్గురు చెంతకు
వినవలె నటు కర్ణములను విశ్రుతబోధల్।
గనవలె ముక్తికిదారిని
ననవలె బ్రహ్మాహమస్మియంచును ఖాదర్॥ 59

***

కం॥ ఇదినాదు బోధకాదని
గదిరింపుచు నుంద్రుఖలులు గర్వితమతులై।
మదివిడువనీ మార్గంబులు
సదమలముగబొంద నేర సఫలము ఖాదర్॥ 60

కం॥ వాసనలు మూడువిడువక
మోసమురా ముందు మోక్షమునకున్ జూడన్।
వాసనలవలన జన్మము
గాసిని జెందించుచుండు కవివర ఖాదర్॥ 61

కం॥ అరిషడ్వర్గములూరక
మరువవలయునన్న కూడ మరిమరివచ్చున్।
పరమాత్మ మంత్రశరమున
నరుకంగావలయువాని నతజన ఖాదర్॥ 62

కం॥ మంత్రమె మద్గురుచింతన
మంత్రమెదామాయబాపు మద్గురుకరుణన్।
తంత్రమురోయక గాదిల
యంత్రముచే నెరుగజాల రవనిని ఖాదర్॥ 63

కం॥ దొరకదు సద్గురుపాదము
దొరికినమరి విడువరాదు దొరదాత్మైనన్।
త్వరితముగ మోక్షమిచ్చును
కరువలికొడుకంతవాడు కన్నది ఖాదర్॥ 64

కం॥ రెంటికి నడుమగుచోటున
కంటిని కంబ్రహ్మమనుచు కారణగురుచే।
మంటికి మింటికి మరుగై
తంటలు లేనట్టితావు తరచియు ఖాదర్॥ 65

కం॥ జగమనగ లేనిదనుచును
జగదీశుని గాంచినట్టి జగమునురోయ।
జగదీశుకన్న మిగిలిన
జగమేదిక జడముగాక జయజయ ఖాదర్॥ 66

కం॥ మాయయన లేనిదనుచును
కాయముచే చిక్కినరులు కానగలేకన్।
మాయయన మాయతొలగునె
బాయని గురుసేవలేక బరుడవు ఖాదర్॥ 67

కం॥ అజ్ఞానమనగ దెలిపెద
సుజ్ఞానము కానిదనుచు సుస్థిరమదినిన్।
అజ్ఞానము విడిపోయిన
ప్రజ్ఞానమె ప్రబలియుండు పరుడౌ ఖాదర్॥ 68

కం॥ నల్లకలువ పూదోటను
కొల్లగ మెరయుచునునుండు కోరినమెరపున్।
కల్లని యవికడ త్రోచిన
చల్లగ తనుతానెనిలచు సద్గురు ఖాదర్॥ 69

కం॥ ఎందుకువచ్చెను జన్మము
మందుడు తెలియంగలేడు మాయకులోనై।
పొందుగ నంధుడుదెల్పునె
కందర్పుని జనకరూపు ఘనుడౌ ఖాదర్॥ 70

కం॥ నాలుగు మేనులు దెలియక
చాలనిచదు వెల్లజదివి సమయుదురిలలో।
కీలెరుగని చదువేటికి
మేలగు పరమాత్మనెరుగ మేలగు ఖాదర్॥ 71

కం॥ పంచాక్షరి మంత్రంబును
యంచితముగ పంచెనేని యతడేనిలచున్।
సంచితములు దలనెక్కవు
మించిన పరమాత్మయతడె మేదిని ఖాదర్॥ 72

కం॥ మెచ్చుటకొరకు గురువులు
గచ్చులు పల్కుదురుతాము ఘనులమంటంచు
మచ్చునుదెలియక శిష్యులు
చచ్చెదరిహ పరములందజాలరు ఖాదర్॥ 73

కం। ముద్రలునైదును జూచిన
భద్రంబగు బ్రహ్మవిద్య బడయగతరమా।
క్షుద్రమగు పంచముద్రలు
నిద్రందున మునిగిపోయె నిజముగ ఖాదర్॥ 74

కం॥ అష్టాంగ యోగములచే
కష్టించెటి ప్రజలునెపుడు గాంచరుపరమున్।
చేష్టలుమానియు గాంచిన
స్పష్టంబగు నచలబోధ సద్గురు ఖాదర్॥ 75

కం॥ హృదయ గ్రందిని దృంచక
మదిలో భ్రమలన్ని హెచ్చు మద్గురు కరుణన్
హృదయ గ్రందిని దృంచిన
మదిలో భ్రమలన్నిదొలగు మద్గురు ఖాదర్॥ 76

కం॥ మృగతృష్ణను నీరనుకొని
మృగములు పరుగిడుచు కష్ఠమును జెందుగతిన్।
జగమును నిజమనిగాంచియు
జగదీశునిగాంచలేరు జయజయ ఖాదర్॥ 77

కం॥ శుక్తినిగని రజితంబని
యుక్తిగ భ్రమజెందినాశ మొందినగతియా।
రిక్త జగంబునునమ్మియు
ముక్తినిగనలేడునరుడు ముద్దుల ఖాదర్॥ 78

కం॥ దారువు పురుషుని రూపుగ
దారంబును సర్పముగను దగదోచుగతిన్।
సారంబు లేనిజగమటు
సారంబై దోచుచుండు సద్గురు ఖాదర్॥ 79

కం॥ మాయావిద్యను బోలిన
బాయక బ్రహ్మాస్మియంచు బలుకుటయెట్లో।
కాయమువిడచియుబల్కిన
మాయేదిక మాన్యుడతడు మద్గురు ఖాదర్॥ 80

కం॥ నేనున్న జగములుండును
నేనేగిన జగముచూడ నేమున్నదికన్।
నేనెరిగి నేనుపోయిన
దానుండును పూర్ణమనుచు దలతును ఖాదర్॥ 81

కం॥ నిజమును దెలిసిన ఘనులను
అజరుద్రాద్యమర మునులు ననిశముతమలో।
భజియింపుచుందురెల్లెడ
భజియించెడు భక్తవరుల బాయని ఖాదర్॥ 82

కం॥ ఎరుకే జననము మరణము
యెరుకచె నెరుగంగవలయు నెరుకను పిదపన్।
యెరుకను కలయని రోసిన
పరిపూర్ణమె నిండియుండు పరుడౌ ఖాదర్॥ 83

కం॥ ఎరుకుండిన మరపుండును
యెరుకుండిన యెల్లజగము లేర్పడుచుండున్।
యెరుకేగిన మరుపేదిక
పరతత్వము పూర్ణముండు పరుడౌ ఖాదర్॥ 84

కం॥ ఏపున త్రిపుటిని దాటిన
ప్రాపుగ పరిపూర్ణముండు పలుకులులేకన్।
యేపొద్దు దానిమరువని
యాపుణ్యులమహిమదెలుప నలనియె ఖాదర్॥ 85

కం॥ అబ్బా! బయలున్నదినటు
నిబ్బరమున తెలియకున్న నిదురేసుమ్మీ।
తబ్బిబ్బులిడచి చూడగ
దబ్బరయగు నెఱుకపొత్తు తథ్యము ఖాదర్॥ 86

కం॥ పదిరెండు ద్వాదశినిగన
మదిలో భ్రమలన్నిదొలగు మద్గురుకరుణన్।
పదియారు నెఱుక మృషయని
మదిలేకను వెల్గుచున్న మద్గురు ఖాదర్॥ 87

కం॥ గురుగుహ్యమనెడి గోప్యము
గురుతరముగ గురునిగొలచి గుర్తునువీడన్।
యెరుకేది నెల్లజగముల
నరయగ సారంబుసమసె నార్యా ఖాదర్॥ 88

కం॥ మూలంబులేని యెరుకను
చాలగవిడిపింపలేక సాధనములతో।
జాలంబులెన్నిజేసిన
గాలంబులు నౌనుతుదకు ఘనుడౌ ఖాదర్॥ 89

కం॥ పరిపూర్ణమెరుగజేసిన
గురుడే గురుడనవలయు కుంభినిలోనన్।
మరుజన్మముగల త్రోవలు
పరికింపగలెక్కలేవు పరుడగు ఖాదర్॥ 90

కం॥ ఎరుకనుతగ విడిపించిన
గురుడే పరిపూర్ణుడనుచు గొల్వగవలయున్।
యెరుకను నిలిపినయాతడు
గురుడగు నాయెందునైన గురుడగు ఖాదర్॥ 91

కం॥ పురుహూతుకొడుకు దీనిని
పురుషోత్తముచేతవినెను పూర్ణంబనుచున్।
మరుజన్మమందగల్గెన
మరుగయ్యెనుమాన్యుడతడు మద్దురు ఖాదర్॥ 92

కం॥ పరలోకమనగ వేరా
పరలోకమే పావనంబు పరికించినచో।
పరలోకమే పరిపూర్ణము
పరలోకమే ముక్తి పదము పావన ఖాదర్॥ 93

కం॥ మాటలు వెయ్యేటికి తన
మాటనగా తెలియలేడు మద్దురు కరుణన్।
మాటలు పాటలు విడచియు
మూటిని విడనాడనెరుక సున్నగు ఖాదర్॥ 94

కం॥ ఎరుకే పరిపూర్ణంబని
మరుగెరుగక పలుకువారి మార్గము నిజమా।
యెరుకన మూలములేనిది
మరినిలువక మాయమయ్యె మద్దురు ఖాదర్॥ 95

కం॥ మొదలచల మెరుగలేకను
వెదనొందుచు యోగవహ్ని వ్రేలగమేలా।
మదిలేని గురునిగొలచిన
సదమలముగ ముక్తికలుగు సద్గురు ఖాదర్॥ 96

కం॥ తనువును గలిగిన వారికి
తనువైతాదోచుచుండు తర్కము విడియన్।
తనువును లేకనుజూచిన
తనువునులేకుండు గురుడు తథ్యము ఖాదర్॥ 97

కం॥ పరిపూర్ణమన నచలమన
పరబయలుకె చెల్లుగాని పరికింపగన్।
మరియొక్క దానికెప్పుడు
సరిచెప్పగరాదుకాదె సద్గురు ఖాదర్॥ 98

కం॥ గ్రక్కున నాదేవుడవై
చక్కని దేహంబుదాల్చి సద్గురురూపై।
మక్కువగలిగియునాపై
నెక్కుడునగు పూర్ణబోధ నిచ్చితి ఖాదర్॥ 99

కం॥ వందే ఖాదరు నీపై
కందములను మాలజేసి కంఠమునందున్।
పొందించి పూజచేసితి
మందుడనను బ్రోవుమయ్య మద్గురు ఖాదర్॥ 100

కం॥ లింగంబు లీనమయ్యెను
భంగంబిక లేదు ముక్తి బడయగవచ్చున్।
సంగంబుసమసి పోయిన
మంగళమిదెదయనుగొనుము మద్గురు ఖాదర్॥ 101

**- : గద్య :-**

శ్రీ ఖాదరార్య శతకమను వేదాంతకంద పద్యములు సంపూర్ణము.

# తపస్సు సత్యం

1. సమత్వము, ఇంద్రియ నిగ్రహము, ఓర్పు, పగలేక పోవటం, సిగ్గు, ధైర్యం, ఈర్ష్య లేకపోవటం, ప్రాణులకు మేలు చేయటం, హింసకు ఒడిగట్టకపోవటం, యాగములు చేయటం, దానం, నిజాయితి ఇవి సత్య స్వరూపాలు.
2. సత్యముతో వెయ్యి అశ్వమేధ యాగాలు చేసిన ఫలం కూడా సాటి రాదు.
3. సత్యమే వేదము.
4. సత్యమే తపస్సు.
5. లోకం నిలచి ఉండడానికి సత్యమే కారణము.
6. సత్యం అంటే ధర్మం, కాంతి, జ్ఞానం, స్వర్గం, సుఖం అని అర్థాలు.
7. అసత్యం అంటే పాపం, చీకటి, తెలివితక్కువ తనం, నరకం, దుఃఖం అని గ్రహించాలి.
8. లోకంలోని మంచి మొత్తం సత్యం, చెడు అంతా అసత్యం.

9. జప విధానం సరిగా ఆచరితమైతే మోక్ష ప్రదాయము.
10. సత్యము సర్వోన్నతమైనది.
11. సత్యవ్రత పాలన చేస్తే తపస్సు చేసినట్లే, యజ్ఞము చేసినట్లే, వేదము తెలిసినట్లే.
12. సద్గుణాలు కలిగి ఉండడమే తపస్సు.
13. పుణ్యాత్మున్ని దూరము చేసుకోవద్దు, పాపాత్మున్ని దగ్గర చేసుకోవద్దు.
14. ఇంద్రియ నిగ్రహమే తపస్సు భగవదానుగ్రహమునకు పాత్రుడతడే.
15. ధర్మాలన్నిటికీ తపస్సే మూలము, ఆహార నియమమే తపస్సు.
16. మృత్యువు ఎదురు లేని బలం కలది.
17. మనస్సు సత్య సంపదతో నింపాలి. అసత్యము వైపునకు జారి పోకుండా దైవము వైపునకు త్రిప్పాలి.
18. జనన మరణములలో నిన్ను త్రిప్పుతూ ఉన్నది ఆశే.
19. జీవుడు ప్రయత్నిస్తే మనస్సును నిగ్రహించగలడు.
20. గురువు చెంత, దైవము చెంత దర్పము పనికిరాదు.

21. ఈ శరీరంలోనే అమృతం, మృత్యువు రెండూ ఉన్నాయి. సంసార వ్యామోహమే మృత్యువు తత్వ జ్ఞానమే అమృతం.

22. నిన్ను నీవు మార్చుకుంటే నీరాతను నీవు మార్చుకున్నట్లే.

23. వాక్కులో కానీ, మనస్సులో కానీ, చూపులో కాని శరీరంతో చేసే పనులలో కానీ అన్యాయం అంటనీయకుండా ఉండగలిగితే సన్మార్గం పై ఆసక్తి కలుగుతుంది.

24. సత్యం, అంతరేంద్రియనిగ్రహం, బాహ్యేంద్రియ నిగ్రహం, హింస లేకుండా ఉండటమనేవే సన్మార్గాలన బడతాయి.

25. శరీరానికి దుర్లభమైన ఆయువు దొరికినప్పుడు దానిని పాపపు పనులతో బూడిద పాలు చేయటం తగదు.

26. ధీరపురుషున్ని, జ్ఞానలక్ష్మి ఎప్పుడూ త్యజించదు.

27. మనస్సునూ, మాటనూ, ఎవడు కాపాడుకుంటాడో వాడి చేతిలోనే వేదం, తపస్సు, త్యాగం ఉంటాయి.

28. కోపం మనస్సులోనికి ఒక్కసారి వచ్చి వెళ్ళినా అతడి వ్రతము, జపము, దానము, దేవతా పూజ మొదలగునవి అన్నింటినీ నాశనం చేస్తుంది.

29. సత్యము ఓర్పు బాహ్యేంద్రియనిగ్రహం అనే మూడు శాశ్వతమైన మోక్ష సాధనాలు, అవి సజ్జన సాంగత్యం ద్వారానే సాధ్యం.

30. మానవ జన్మము బహుదుర్లభం దానిని సోపానంగా చేసుకొని నిచ్చెన ఎక్కి మోక్ష పదము అందుకోవాలి.

31. సత్యమే తపస్సు. జ్ఞానమే కన్ను. త్యాగమే సుఖం. రాగమే దుఃఖం.

32. వేదం పఠిస్తే సౌఖ్యము, దానికర్థం గ్రహిస్తే సుగత, సత్యవ్రతానికి ముక్తి ఫలితం.

33. తపస్సు మాలిన్యాలనన్నింటిని తొలగించి వేస్తుంది.

34. పెట్టే శక్తి తనకు లేకపోయినా పెట్టవలననే సంకల్పం ఉంటే చాలు.

35. ముందటి జన్మలో ఘన తపస్సు చేసి ఉన్నట్లయితే ఆ మనిషిని విస్తారమైన సుఖాలు వరిస్తాయి.

36. దానం, తపస్సు, పెద్దలను సేవించడం, ప్రాణులను హింసించకుండా ఉండడం అనేవి సమస్తజనులు విధిగా ఆచరించదగిన కార్యాలు.

37. భక్తునికి భగవంతుడు ఎప్పుడూ తోడుగా ఉంటాడు.

38. అహంకార త్యాగమే సారవస్తువు.

39. త్యాగమే లోభమును జయించును.

40. కాపాడమని వేడుకుంటే కరుణాకరుడు తప్పకుండా ఆదుకుంటాడు.

41. హరి స్మరణ చేయని వాడి జన్మము వృధా.

42. పాపము మనిషి తేజస్సును నశింప చేయును.

43. కాలము మన కొరకు ఆగదు.

44. ఆగని కాలాన్ని దృష్టిలో ఉంచుకొని జీవితాన్ని సాధనలో ముందుకు సాగించుకోవాలి.

45. ఆహారం రుచి తినడంలో ఉంది. సాధన యొక్క రుచి ఆచరించడంలో ఉంది.

46. సాధన లేనిదే వేదన అంతరించదు రోదన అదృశ్యం కాదు.

47. తపస్సు లేకుండా ఎవ్వరూ తరించలేరు.

48. సన్మార్గులకు సహనమే బలము.

49. సత్యము బలీయమైనది. సత్యచరితులైన దివ్యాత్ముల ఎదుట ఎవరైననూ తలవంచక తప్పదు.

50. చేసిన సాధన వృధా కాదు.

51. మంచి మనస్సుండడం నిజానికి వరమే.

52. ధ్యానము చిత్తమును ప్రసన్నము గావించును, నిర్వికల్ప స్థితిని ప్రసాధించును.

53. ధర్మ జీవనమునకు దూరమైన వారు ధ్యానము నందు రాణించలేరు.

54. పవిత్రమైన ఆహారము సర్వదా ధ్యానయోగికి శ్రేయము వనగూర్చును.

55. భగవంతునికై పరితపించుటయే నిజమైన తపస్సు.

56. కాలం ఎవ్వరిని కనికరించదు.

57. కాలమునకు ధర్మమేగాని, దయ లేదు.

58. ఆరోగ్యముగా ఉండగనే భగవంతుని ధ్యానించాలి.

59. మృత్యు శయ్యపై ఉన్నప్పుడు మాధవ స్మరణ సామాన్యునికి సాధ్యం కాదు.

60. భక్తి, జ్ఞానము, వైరాగ్యము ఈ మూడు ఉంటేనే తపస్సు కుదురుతుంది.

61. జీవితమునకు త్యాగమే భూషణం.

62. లోక కళ్యాణార్థం కోసం చేయు కర్మలన్నియు యజ్ఞములే.

63. ముసలితనంలో పక్కవారిని బాధించుటయే కాని ఏమి సాధించలేరు.

64. ప్రగాఢమైన భక్తితో, ప్రగాఢమైన వైరాగ్యముతో సాధన చేయాలి.

65. క్రోధము భయంకరమైనది. కుపితుడైనవాడు యుక్తా యుక్తముల నెరుగడు.

66. వాక్కును చక్కగా వినియోగించుట సులభ సాధ్యము కాదు.

67. ధ్యానమునకు ఉపయోగించు ఆసనముపై కూర్చొని ప్రాపంచిక విషయాలను ముచ్చటించరాదు.

68. సాధు సాంగత్యం సర్వసుఖప్రదాయం.

69. పరమాత్మను చూచుటకు భక్తుడు నడవకూడదు, పరుగు లెత్తాలి.

70. ముందు చూపుతో చరించువారు ధన్యజీవులు.
71. పని చేయకుండా ఎవ్వరు ఫలితాన్ని పొందలేరు.
72. లోకములో నరజన్మ చాలా దుర్లభం, కావాలంటే లంభించేది కాదు.
73. సత్కార్య సత్పురుషులకు భగవంతుడు అభయ మొసంగును.
74. తన స్వరూపము మరుచుటయే బంధము, తన స్వరూపము చూచుటయే మోక్షము.
75. మోక్ష పదవి మాటలచే సిద్ధించునది కాదు, దానికి తీవ్ర సాధన అవసరం.
76. పుణ్యకర్మలు ఆచరించువారు పరమాత్మను పొంద గలరు.
77. తొందరపాటుచే మహాత్ములను నిందించరాదు.
78. ధర్మాన్ని, దైవాన్ని ఎవరు ద్వేషిస్తారో వారు బాగుపడరు.
79. నారాయణుడే హంస స్వరూపుడుగా ఉన్నాడు.
80. సంసార సాగరమున మునిగిన వానికి మహాత్ములు నావ వంటివారు.
81. భగవానునికి ఇవ్వక దాచుకొనువాడు దొంగ.

82. గుణాలన్నింటినీ పట్టుకొని ఉండేది మనస్సే.
83. మనస్సులోని దుష్టసంకల్పాలు, అశుభవాసనలె నిజమైన రాక్షసులు.
84. సాధకులు ప్రారంభమున బ్రహ్మచర్యమును విధిగా పాటించాలి.
85. విషయములను ధ్యానించు మనస్సు విష్ణుదేవుని పొందలేదు.
86. కాలము భగవంతుని చిద్విలాసము.
87. మొదట మనస్సును శుద్ధి చేయాలి.
88. దానము చేయు బుద్ధి ధనికునికి కలుగనిచో అతని ద్రవ్యము పాపపు ద్రవ్యమని గుర్తించుకొనుము.
89. ఎవడు దాసానుదాసుడై వినంభ్రుడౌనో వాడు భగవత్ ప్రియుడు.
90. పూర్వ పుణ్య విశేషము లేనివారు భగన్నామము ఉచ్చరించలేరు.
91. తపస్సు లేకుండా ఎవ్వరూ తరించలేరు.
92. తామరాకును నీరంటనట్లు హరి భక్తులను పాపములు అంటవు.

93. మహాత్ముల వద్ద సమర్పించిన ప్రార్థనలు వ్యర్థం కావు.

94. నిష్కామ కర్మలు పరిశుద్ధములై జీవుని బంధింపకుండును.

95. విషయాసక్తి గల వారలకు బంధము ప్రాప్తించును.

96. జగత్తు అంతయు అజ్ఞానముచే బంధింపబడియున్నది.

97. భక్తులను దర్శించే భాగ్యము కలిగినా తప్పకుండా భగవంతుని దర్శనము కలుగును.

98. తపస్సు మాలిన్యాలనన్నింటిని తొలగించి వేస్తుంది.

99. ఆశతో సమానమైన దుఃఖము, ఆశను వదిలితే వచ్చే సుఖము మరొకటి లేదు.

100. విషయాభిలాషతో ధనాశతో నిండిన మనస్సు గల మానవుడిని అడవిలో గొర్రెను అపహరించే బెబ్బులి మాదిరి మృత్యువు తన వెంట కొనిపోతుంది.

101. ఇంద్రియ నిగ్రహం లేనివారు వేద ధర్మమును అనుసరించలేరు.

102. భోగాసక్తిని సాధకుడు మనస్సు నుండి దూరం చెయ్యాలి.

103. మంచి పనులు చేయుటవలన సంపద కల్గును.

104. ఇంద్రియ నిగ్రహం లేనివారు వేద ధర్మమును అనుసరించ లేరు.

105. అవిద్య వలన బంధము, విద్య వలన మోక్షము కలుగు తున్నది.

106. ముక్కులోని వాని మహిమలనే బుక్కులన్ని చెపుతున్నాయి.

107. అజ్ఞానము ఉన్నంతవరకు అనేకత్వము గోచరిస్తూ ఉంటుంది.

108. భవసాగరమున దాట నిచ్ఛగించు సాధకులు తప్పక బ్రహ్మచర్యము అవలంభిచవలెను.

109. త్యాగమే లోభమును జయించును.

110. యతి పురుషుడు ఇతరుల కొరకే జీవించును.

111. ఆగని కాలాన్ని దృష్టిలో ఉంచుకొని జీవితాన్ని సాధనలో ముందుకు సాగించుకోవాలి.

112. సన్మార్గులకు సహనమే బలము.

113. సాధకుడైన వాడు ఎన్నడు నిరాశవాది కాకూడదు.

114. సంపదలన్ని భగవత్ ప్రసాదములే.

115. గురువును పొందిన పుణ్యాత్ముడు సత్యవ్రతుడై ఉండాలి, సత్యమును పలకాలి.

116. సత్సంగము అనుగ్రహించు ఫలితము, ఏ యోగము వల్లను ఫలించదు.

117. స్వరసాధనము సూర్యోదయమువలె అజ్ఞానమును పోగొట్టును.

118. ఎవ్వరు ఇతరులకు ద్రోహం చేయాలని ఉంటారో వారు బాగుపడరు.

119. సమస్థ ప్రాణుల యందు ద్వేషము లేకుండా ఉండుటయే యోగము.

120. భగవంతుడు అతిధిగా వచ్చును.

121. పుణ్య, పాపములు మన వెంట వచ్చును.

122. మహాత్ములకు చెడు చేయ సంకల్పించువాడు ఎప్పుడును శుభములు పొందలేడు.

123. భక్తులను బాధించువారి బ్రతుకులు శూన్యం అయి పోతాయి.

124. గురుద్రోహము నరకమును ప్రసాదిస్తుంది.

## యోగి లక్షణాలు

1. ధైర్యవంతుని దరిదాపులకు కూడా అరిషడ్వర్గాలు రావు. ధైర్యహీనుని అవి తోడేలు వలే మోసగిస్తాయి.
2. సాధకుడు సాధనలో నిత్య జాగరుకత అవసరము. అతడి భాషణం, శ్రవణం, నిర్దిష్టంగా, విషయ దూరంగా, పవిత్రంగా ఉండాలి. జ్ఞానార్జనకై సాధకుడు ఎక్కువ మెలకువ కలిగి ఉంటాడు. చివరకు ఆ నిద్రకూడా అదృశ్యమౌతుంది.
3. అంతరింద్రియ నిగ్రహం కలవాడు తనకు అవమానం జరిగితే అమృతం త్రాగినట్లు త ృప్తిచెందుతాడు. సన్మానం జరిగితే విషం త్రాగినట్లు కలత చెందుతాడు. సన్మానం కావాలని కోరడు.

4. యోగి దృఢమైన సుఖస్వరూపంలో ఉంటూ, యోగో పాయాలను నిరోధించే పాపాలను తొలగించుకొని సన్మార్గంలో సంచరిస్తాడు.

5. యోగబలం చాలని యోగి పాపపాశాలను చేదించలేక సంసారంలో సంచరిస్తాడు.

6. మనోబలంతో కూడిన యోగశక్తి లేనివాడిని శబ్దస్పర్శాది విషయాలు తమ వైపునకు లాగి వేస్తాయి.

7. మాటలలో, చూపులలో, చిత్తములో ప్రజలకు ఏ విధమైన కీడు కలిగింపరాదు. మిత్రత్వం, సమత్వం, దయ కలిగి ఉండాలి.

8. యోగధారణలో నిశ్చల స్థితిని పొందిన ధీరచిత్తుడు తన మనస్సును మంచి మార్గంలో నడిపించాలి.

9. యోగి నూనెగల చిక్కనైన పదార్థాలు వర్జించాలి.

10. యోగి యొక్క పోకడలన్నీ శంకరుడి పోకడలను పోలి ఉంటాయి.

11. ఏరీతిగా నైనా లోకంతో సంబంధం ఉన్నవాడికి మోక్షం సిద్ధించదు.

12. సత్పురుషులు ఇంద్రియభ్రాంతిని నిర్మూలిస్తారు. చేసిన పాప మెరిగి ప్రాయశ్చిత్తం చేసుకుంటారు. తమపేరు ప్రకటించు కొనకుండా ధర్మం చేస్తారు. సమస్త భూతముల మీద దయా సంపూర్ణులై వెలుగొందుతారు.

13. యోగ ధర్మం కంటే మిక్కుటమైనది మరియొకటి లేదు.

14. సాధువు రుజు ప్రవర్తన కలిగి ఉండాలి.

15. బ్రహ్మచర్యము లేనివారికి బ్రహ్మము అనుభవమునకు అందదు.

16. ఆత్మజ్ఞానపరులు నిత్యము ఆనంద స్వరూపులుగా ఉందురు.

17. బ్రహ్మచారి స్త్రీలతో ముచ్చటించరాదు.

18. బ్రహ్మచారి సుగంధలేపనములను వర్జించవలెను.

19. యోగులను పూజించడం భాగ్యములోకెల్లా మహా భాగ్యం.

20. దృశ్యము నంటువాడు బద్ధుడు. దృష్టిని అంటువాడు ముక్తుడు.

21. సాధువును గృహస్తులు పూజించాలి.

22. శారీరిక బ్రహ్మచర్యము కంటే మానసిక బ్రహ్మచర్యము చాలా గొప్పది.

23. సర్వసంగ పరిత్యాగులైన సాధువులు లోక కళ్యాణము కోసం జీవిస్తూ ఉంటారు.

24. హరి భక్తునకు అకాల మృత్యువు రాదు.

25. యోగులు సర్వ శ్రేష్ఠులు భూలోక దేవతలు.

26. సాధువు సత్య సంకల్పుడు ఏమి కోరికలు లేనివాడు.

27. దుర్లభమైనది సాధు దర్శనము.

28. ఎదుటి వారి క్షేమాన్ని కోరేవాడు సాధువు. ఎదుటివారి ఆకలిని తీర్చేవాడు సాధువు. సాధువు భగవంతున్ని తెలుసుకోవడానికి వంతెన వంటివాడు.

29. నోరు మూసిన వాడు సాధువు. నోరు మూయని వాడు అసాధువు.

30. సరియైన త్యాగమే సన్యాసము.

31. మహాత్ముల ద్వారానే మాధవుని తెలుసుకొనవలెను.

32. గుణాతీతమై రూపరహితమైన స్థితి ఏది కలదో అదియే గురువు.
33. యోగులను పూజించడం భాగ్యములో కెల్లా మహాభాగ్యం.
34. మహాత్ములును నిందించువారు సర్పములై పుట్టుదురు.
35. సాధువు సత్య సంకల్పుడు ఏమి కోరికలు లేనివాడు.
36. ఆత్మజ్ఞానపరులు నిత్యము ఆనంద స్వరూపులుగా ఉందురు.
37. మరల పుట్టుకలేని సాధువుల జీవితమే జీవితము.

## ఆత్మ

1. జీవాత్మ కడలి కెరటాలవలె పుట్టుతూ గిట్టుతూ ఉంటుంది.
2. ఆత్మయే పరమేశ్వరుడు.
3. వాయు జయమే మనోజయము.
4. ఆత్మను ఇంద్రియాలనే దొంగల ముఠా బారిన పడకుండా రక్షించుకోవాలి.

5. పరతత్వం గొప్ప వెలుగు, ఆ వెలుగు మృతి లేనిది, మలినం లేనిది.
6. మనస్సును ఎప్పుడూ దేహమును అంటనీయకుము. ఆత్మనే అంటిపెట్టి యుండనిమ్ము.
7. ఆత్మజ్ఞానానికి అంతర్మదనం అవసరం.
8. శరీరం మీద వ్యామోహం ఒక రోగమే, దానిని పారద్రోలా లంటే నరుడు తన మనస్సులో సత్యాన్ని, పరిశుభ్రతను, నిగ్రహాన్ని శాంతిని, నెలకొల్పుకోవాలి.
9. నిగ్రహించబడిన మనస్సు ఇంద్రియాదులను నియంత్రించ గలదు. అపుడు శబ్దాదులైన విషయాలు తొలగిపోతాయి. అంతట అభిలషించిన బ్రహ్మప్రాప్తి రూపమైన మోక్షం సిద్ధిస్తుంది.
10. శరీరం అనే నగరంలో హంస అనే ఆత్మ భాసిస్తున్నాడు.
11. మనస్సు దేనినీ స్మరించరాదు పరమాత్మను తప్ప.
12. రాగం, మోహం, దీర్ఘకాలికమైన స్నేహం, కాయం, క్రోధం అనే దుర్గుణాలు ఆత్మోన్నతిని నిరోధించేవి యోగబలంతో పై దోషాలను తద్విరుద్ధమైన సద్గుణాలతో తొలగిస్తే యోగులకు ఆత్మోన్నతి లభిస్తుంది.

13. మోక్షం ఎందులోనూ తగులబడక స్వతంత్ర్యమై ఉన్నది.
14. ఆత్మ స్వచ్ఛమైన తేజోరూపం కలిగి ఉన్నది.
15. ఆత్మ ప్రకృతి వికృతులలో ఏదికాక భాసిస్తున్నది.
16. ఆత్మ జ్ఞాన సంపన్నుడైన పండితుడు ఒక్కడే తనలోతాను ఆనందిస్తాడు. ఎక్కువ మంది జనులలో ప్రీతిని కలిగిస్తాడు, బలము కలవాడు అవుతాడు. అట్టి వాడు పండితుడు, వాడెవడితోను జగడానికి పోడు.
17. భగవదనుగ్రహం వలననే మోక్ష ప్రాప్తి కలుగుతుంది.
18. కరచరణాది అవయవాలు కలిగి ఉండి, ఆది, అంత్యం, క్షయం, వృద్ధి– ఇవి లేనిదైన ఏకైక తత్వాన్ని "అక్షరము" అంటారు.
19. గుణ ప్రకృతిని దాటుటే మోక్షము.
20. మనస్సు దేనితోనైనా కలియును, కనుక ఆత్మతో కలియ జేయుము.
21. దుష్టులు బయటలేరు లోపలే ఉన్నారు.
22. జనులకు మోక్ష మిచ్చునది ఆధ్యాత్మిక విద్యయే.
23. అశుద్ధ మనస్సు ఆత్మ సుఖము అనుభవించలేదు.

24. తల్లి బిడ్డను మోచునట్టు నిత్యము నిన్ను మోయుచున్నది హంసయే.

25. సమస్త విషయములకు మనస్సే కారణం.

26. మనస్సు ఒక్కటి ఉన్నచో ముల్లోకములు ఉండును.

27. దారితప్పి ప్రవర్తించు మనస్సు కంటే శత్రువులు ఎవరు ఉన్నారు? లేరు.

28. ఆంతరంగిక శత్రువులను జయించిన వాడే నిజమైన చక్రవర్తి.

29. ఆత్మ కంటే అన్యమైనది లేనేలేదు.

30. మనస్సు ఒక మాయల మారి.

31. ఆత్మ విద్య కన్నా శ్రేష్టమైన విద్యలేదు.

32. ఆత్మవిద్య బోధించే గురువుకన్నా మించిన దైవము లేడు.

33. భ్రాంతికి లోనైన మనస్సును ఆత్మవిచారణ ద్వారా శుద్ధి చేసుకోవాలి.

34. నారాయణుడే హంస స్వరూపుడుగా ఉన్నాడు.

35. సుఖ, దుఃఖములకు మనస్సే కారణము.

36. భ్రాంతికి లోనైన మనస్సును ఆత్మవిచారణ ద్వారా శుద్ధి చేసుకోవాలి.

37. శరీరమును ప్రవృత్తి యందు ఉంచుము, మనస్సును నివృత్తి యందు ఉంచుము. అదియే సత్కకర్మానుష్టాన యోగము.

38. తన స్వరూపము మరుచుటయే బంధము, తన స్వరూపము చూచుటయే మోక్షము.

39. మనస్సు పదునుగల పిడికత్తి వంటిది.

40. ఆత్మ జ్ఞానం మరుగుపడటం కంటే మించిన సర్వనాశనం వేరొకటి లేదు.

41. మోక్షమే పరమపురుషార్థము.

42. మనోవ్యాధికి ఆత్మ జ్ఞానము ఒక్కటే పరమఔషదం.

43. మనస్సులయించునప్పుడు శేషంచునదే ఆత్మ.

44. దృక్కే ఆత్మ, దృశ్యమే మాయ.

45. మోక్ష పదవి మాటలచే సిద్ధించునది కాదు, దానికి తీవ్ర సాధన అవసరం.

46. తన స్వరూపము మరుచుటయే బంధము, తన స్వరూపము చూచుటయే మోక్షము.

47. అహంకారమనేది ఎంతటి వాడినైనా హీన స్థితికి చేర్చును.
48. బంధ మోక్షములకు మనస్సే కారణము.
49. ఆత్మ యందు మనస్సు గలవారికి మోక్షము ప్రాప్తించును.
50. మొదట మనస్సును శుద్ధి చేయాలి.
51. మనస్సు క్షీణించిన జగత్తు క్షీణించును.
52. గుణములో కెల్లా గొప్ప గుణం వినయం.
53. బ్రహ్మ మూహుర్తములో నిద్ర లేచువారు బ్రహ్మ జ్ఞానమును పొందగలరు.
54. బుద్ధి శుద్ధి అగుచుండగ చిత్తము స్థిరపడును.
55. ఇంటిలో ఎందరు ఉన్నా పర్వాలేదు. మనస్సులో మాత్రం మాధవుడు తప్ప మరెవ్వరు ఉండరాదు.
56. అహంకారమున్న వ్యక్తి భక్తుడు కాలేడు.
57. ఆత్మ విద్య కన్నా శ్రేష్టమైన విద్యలేదు.
58. ఎంత వీరులైనను, ధీరులైనను, కీర్తిమంతులైనను పరమాత్మ సహకారం లేనిదే దేనిని సాధించలేరు.

59. ఆత్మ కంటే అన్యమైనది లేనేలేదు.

60. ఆత్మ జ్ఞానం మరుగుపడటం కంటే మించిన సర్వనాశనం వేరొకటి లేదు.

61. మోక్ష ప్రదాత హంసే వాసుదేవుడు.

62. శారీరిక బ్రహ్మచర్యము కంటే మానసిక బ్రహ్మచర్యము చాలా గొప్పది.

63. మనస్సును వశపరచుకొనుట, సముద్ర పానము కంటెను, మేరుపర్వతము పెకలించుట కంటెను, అగ్నిని బక్షించుట కంటెను కష్టతరము.

64. ఆత్మవిద్య పరమాత్మను అనుగ్రహించును.

## జ్ఞానం

1. జ్ఞాన యోగానికి మూలం మంచి కర్మ యోగమే.
2. జ్ఞానం కలిగి ధ్యానించడం నిత్య కృత్యము.
3. జ్ఞానముతో సంసారమనే త్రాటిని తెంచుకొమ్ము.
4. బుద్ధి వలన సాధ్యం కాని పనులు లేవు.
5. ప్రజ్ఞ ఒక్కటే కీర్తికరం.
6. జ్ఞాన దానం సర్వ దానాలలో శ్రేష్ఠమైనది.

7. అన్ని అనర్థాలకు మూలం అహంకారమే.

8. మానవునికి నిజమైన చూపు "జ్ఞానమే" కాని కన్ను కాదు. జ్ఞానహీనుని నడక గ్రుడ్డి వాని నడకే.

9. జ్ఞానార్జనకు ముందు ధర్మాలలో ఓర్పు, సత్యం బహిరంతర శుభ్రత ఉత్తమమైనది. ఆ తర్వాత బ్రహ్మచర్యం అతి శ్రేష్టమైనది.

10. మనస్సులో సంకల్పాలు తిరుగాడకుంటేనే జ్ఞాన మావిర్భవిస్తుంది.

11. భూతదయ గల వానికి జ్ఞానం సిద్ధిస్తుంది.

12. పండితులైనవారు జ్ఞాన సిద్ధిని కోరి వాక్కును, మనస్సును నిగ్రహిస్తారు. శాంతిని పొందడానికై విశ్లేషణ జ్ఞానంతో ఆత్మనియమం పాటిస్తారు.

13. మనస్సు ఇంద్రియాలను నిగ్రహించుకుంటే తాను వివేకి అవుతాడు.

14. సావధానంగా వింటే బుద్ధి నిర్మలమవుతుంది.

15. హాని, వృద్ధి అనే ద్వంద్వాలు సృష్టిలో సహజం అని గ్రహించగలిగితే నిర్మల మవుతుంది.

16. కోపం లేకుండా ఓర్పు కలిగి ఉండాలి.
17. కామం – సంకల్పించకుండా ఉండాలి.
18. భయం–జాగ్రత్త కలిగి, ఏమరపాటు లేకుండా ఉండాలి.
19. శరీరము ముసలిదైన ఆశ ముసలిది కాదు.
20. విషయాసక్తి కంటే దుఃఖం లేదు, త్యాగానికి పోలిన సుఖం లేదు.
21. తనను తాను రక్షించుకోవడానికి జ్ఞానమొక్కటే సాధనము.
22. శాంతముతో కూడిన నిగ్రహము ఉంటే ఆగ్రహము రాదు.
23. కామ సూఖాలు అనుభవించడం అంటే మనకు మనం బలమైన ఉరిత్రాడు బిగించుకొనటం. బుద్ధిమంతులు ఎవ్వరూ చేయరు. ఆ ఉరిత్రాడును త్రెగ తెంచుకొని బయటపడతారు.
24. కామ క్రోధాలే ముక్తికి శత్రువులు.
25. నిష్టను నిలుపవలసింది నొసటనే, నిష్టగా నిలిపినపుడు నొష్టవ్రాతను తుడుచును.
26. కోరికలు అనుభవించడం చేత తీరవు, కోరికలును జ్ఞానము, ధైర్యముతో విడనాడాలి.

27. కోరికలను ఎవరు అణచగలరో, వారేధీరులు. వారు రజోగుణ వివర్జితులై ముక్తి మార్గాన్ని దర్శించ గలరు.

28. జ్ఞానము విశిష్ఠమైనది, అది ఎన్నడూ నశించదు.

29. అన్ని ధర్మాలలోను అహింస గొప్పది. ఏ ప్రాణిని హింసించని వానికి ఉత్తమ జ్ఞానం కలుగుతుంది.

30. కోరికలలో ప్రవేశించకుండా నిస్సంగత్వంలో స్థిరత్వం కలిగి అన్నిటిలోను సమత్వం నిండిన మనస్సు కలిగి నిండైన ఆత్మ కలవారు మాత్రమే ఈ దారిలో నడవగలరు.

31. భగవత్ ప్రాప్తికి సత్కర్మానుష్ఠానము, జ్ఞానము రెండూ మోక్ష సాధనములే.

32. దేవుడు కాన రాకపోవుటకు కారణం జీవుల యొక్క ప్రయత్న రాహిత్యమే.

33. మనిషి ఎప్పుడు మోహానికి ఆధీనుడు కారాదు.

34. నమస్కార మనే సుగుణంబు సంస్కారులనే వరించు.

35. జ్ఞానమనెడి తెప్పచే తీరమునకు చేర్చు నావీకుడే గురు దేవుడు.

36. మోక్షమునకు యత్నించువారు ఎందురో ఉన్నారు, కాని చిత్తమును సరిదిద్దుకొనే వారు ఎందరు ఉన్నారు.

37. అజ్ఞానము ఉన్నంత వరకు అనేకత్వము గోచరిస్తూ ఉంటుంది.

38. ఎవడు దుష్టాన్నమున్నూ, మేలైన మృష్టాన్నాన్ని, కటిక నేలను, హంస తూలికా తల్పాన్ని, జింక చర్మాన్ని, అందమైన పట్టు పీతాంబరాన్ని సమదృష్టితో చూస్తాడో వాడు ముక్తిని పొందుతాడు.

39. అహంకార పరిత్యాగము వలననే ముక్తి లభిస్తుంది.

40. గురువు అనుగ్రహమునకు నోచుకోని వారు ఎన్ని గ్రంథములు చదివినను జ్ఞానము పొందలేరు.

41. దైవము ప్రసాదించిన ద్రవ్యముతో తృప్తి చెందుము.

42. జీవితమునకు త్యాగమే భూషణం.

43. ఈ లోకంలో జ్ఞానము కంటే శ్రేష్టమైనది లేదు.

44. సత్యమైనది జ్ఞానము ఒక్కటియే.

45. గర్వరహితుడై ఉండాలి.

46. సహనముతో క్రోదాన్ని జయించు.

47. వినయముతో గర్వాన్ని జయించు.

48. ఇంద్రియలోలుడు కారాదు.

49. ఆలోచించే వానికి అవకాశాలు మెండు.

50. సంసారము మిథ్యయైనది (ఉత్తది) దానివల్ల ప్రయోజనం లేదు.

51 సర్వసాధనములు సూర్యోదయము వలె అజ్ఞానమును పోగొట్టును.

52. భయం కలిగించేది అజ్ఞానము, నిర్భయునిగా నిలుపునది సుజ్ఞానము.

53. జ్ఞానము ఉన్నందుకు గుర్తు మరల అజ్ఞానము పొంద కుండటే.

54. కన్నులున్నందుకు గుర్తు గోతిలో పడకుండటయే.

55. ఏ కార్యము చేయచుండినను మనుజుడు తన మనస్సును పరమాత్మయందే ఉంచవలెను.

56. అంధత్వము దోషముకాదు. అజ్ఞానమే దోషము.

57. బంధము జీవునకు కల్పితమేకాని వాస్తవము కాదు.

58. క్రోధరహితుడై ఉండాలి.

59. అజ్ఞానము ఉన్నంత వరకు అనేకత్వము గోచరిస్తూ ఉంటుంది.

60. ఈ ప్రపంచములో మనదంటూ ఏమి లేదు.

61. దుర్జన సావాసము బుద్ధిని పాడుచేయును.

62. సాధు నిందవలన కలిగే దుఃఖములు భగవంతుడు కూడా తొలగించడు.

63. యోగమే ఈశ్వరుని స్వరూపము. యోగము చేయువాడు ఈశ్వరుడే.

64. అహంకారమును త్యజించవలెను.

65. దైవ చింతన గలిగిన స్త్రీ పురుషునితో సమానము.

66. జీవునకు ఉన్నట్టు జన్మ, కర్మలు భగవంతునుకి లేదు.

67. శ్రద్ధా భక్తులతో మహాత్ములకు సేవ చేసేవారు భగవంతుని దర్శనాన్ని సులభంగా పొందగలరు.

68. చదువు ఎందరో చదవగలరు, సంస్కారమైన చదువు కొందరే చదవగలరు.

69. భగవంతునికి అర్పించకుండా తినిన వాడు దరిద్రుడు అగును.

70. ఉత్తముల విషయంలో బేధము చూపించరాదు.

# భక్తి

1. విష్ణువులోనే ఈ సమస్త జగత్తు ఉదయయిస్తుంది. అతడి లోనే నిలచి ఉంటుంది, ఆదేవుడిలోనే పతన మౌవుతుంది. భక్తితోనూ, ఇంద్రియ విజయంతోను ఆదేవుడిని సందర్శించ వచ్చు.

2. ప్రాణమును అపానముతో, అపానమును ప్రాణముతోను స్థాపించి ముక్తిని వాంచించి మనస్సును గట్టిగా నిరోధించి, ఆ యోగ మార్గమునందు నిరతుడైన యోగికి ప్రాణ నిరోద సంపన్నత్వం సిద్ధిస్తుది.

3. పరమ పదము శ్రీమన్నారాయణుడిని ధ్యానించడం, పూజించడం, స్తుతించడం, ఆయన పుణ్య కథలు ఆసక్తితో వర్ణించడం వలన ప్రాప్తిస్తుంది.

4. భగవంతున్ని స్మరించేవారి కోరికలు ఫలింప చేస్తాడు.

5. మోక్షముపై ఆసక్తి గలవాడు అఖండమైన భక్తి యోగాన్ని అవలంభించాలి.

6. పరమాత్మయందు విశ్రాంతి నొందిన చిత్తము కలవాడే పురుషోత్తముడు.

7. వందనము బ్రతుకులో ఆనందము నింపును.

8. అహంకార రహితుడై చరించు వానిని పరమాత్మ ఆశీర్వదించును.

9. దుఃఖం భగవంతుని జ్ఞాపకం చేస్తుంది.

10. సుఖం పరమాత్మను మరిపిస్తుంది.

11. గురు భక్తితో పాటు సమర్పణ భావం కూడా ఉండాలి.

12. పరమాత్మ విషయమున దృఢమైన విశ్వాసముండవలెను.

13. భక్తి కోరికలను కదలనివ్వదు.

14. భోగాసక్తిని విడిచిన వాడు సుఖించును.

15. ఆహారము పరమాత్మకు అర్పించకుండా భుజించుట తప్పు.

16. ఎంత జ్ఞానమున్నను భక్తి లేనిదే ముక్తి రాదు.

17. భక్తుడైన వారికి భగవానుడు సదా మేలు చేయుచుండును.

18. అదృష్టవంతుడైన అధికారికి ఆత్మ విధుడైన ఆచార్యుడు లభించును.

19. భగవంతునికై పరితపించుటయే నిజమైన తపస్సు.

20. పరమాత్మ దర్శనానికి ఎవని మనస్సు ఉరకలు వేయు చుండునో వాడే పుణ్యాత్ముడు.

21. ప్రాపంచిక విషయాలపై ఉన్న శ్రద్ధ భగవంతుని వైపుకు తిప్పినచో అదియే భక్తి.

22. భక్తులను ఉద్ధరించుటకు భగవానుడు గురువై అవతరించును.

23. పవిత్రులైన భక్తులు ఉన్న చోటికి భగవానుడు ఆహ్వానము లేకనే అరుదెంచును.

24. ఎవరైతే అసూయ లేకుండా జీవింతురో అట్టి వారి కడకు పిలువకుండగనే భగవంతుడు అరుదించును.

25. భక్తి పూర్ణరూపము ధరించినచో విగ్రహము నుండి అయినా అనుగ్రహము లభించును.

26. భక్తులైనవారు పరుష వాక్కులను పలుకరాదు.

27. తామరాకును నీరంటనట్లు, హరి భక్తులను పాపములు అంటవు.

28. పుణ్య కార్యాలచేత జీవుడు మాలిన్యం వీడి పవిత్రు డవుతాడు.

29. కష్టపడి సంపాదించాల్సింది దైవ సంపదే.

30. భగవంతుని నమ్మి చెడినవాడు లేడు.

31. భగవంతుని నమ్మక బాగుపడినవాడు లేడు.

32. పూర్వ పుణ్య విశేషము లేనివారు భగన్నామము ఉచ్చరించ లేరు.

33. ఎవని గృహములో నిత్యము భగవన్నామ స్మరణ జరుగునో ఆ మందిరము కాశి క్షేత్రముతో సమానము.

34. భక్తులు భగవంతుని యందు పూర్ణ భక్తి గలవారై ముక్తిని కూడా నిరాకరింతురు.

35. భక్తులు సర్వకర్మములను భగవంతుని కొరకే ఆచరింతురు.

36. నా భక్తులైన వారికి నేను ప్రియుడినై యుందును.

37. హరి భక్తులు అజేయులు.

38. నా యందు మనస్సు ఉంచువాడు నన్ను చేరును.

39. భక్తులను దర్శించే భాగ్యము కలిగినా తప్పకుండా భగవంతుడు దర్శనము కలుగును.

40. భక్తుడైన వాడు విమర్శను లెక్కపెట్టరాదు.

41. ప్రతి ఇంటిని దేవాలయంగా మార్చుకోవాలి.

42. దృష్టిని శుద్ధి చేసుకున్న వానికి సృష్టి మంగళకరమే అవును.

43. అనన్య భక్తితో భగదాశ్రయమును పొందినవానికి భాదించు శక్తి ఎవ్వరికి లేదు.

44. ఎవరికైతే బాల్యం నుంచి దైవ భక్తి ఉంటుందో అతనికి అదే తుది జన్మ.

45. బ్రహ్మచారి స్త్రీలతో ముచ్చటించరాదు.

46. భక్తునకు సేవ చేయాలి.

47. బాధలను పోగొట్టునది భగన్నామము.

48. మాహాత్ముల దగ్గర శ్రవణము చేయని వారికి భక్తి కుదరదు.

49. మహాత్ముల సేవ భూలోకములోనే లభించును.

50. హరి సేవలో దేహము పనిముట్టు కావలెను.

51. దృఢ సంకల్పం గలవాడే భక్తుడు.

52. భగవంతుడు బిక్షకుడిగా కూడా వచ్చి చూచును.

53. ఆధ్యాత్మిక మార్గంలో విశ్వాసం అనేది చాలా అపూర్వమైన సుగుణం.

54. ప్రతి హృదయము రామునికి సింహాసనము కావాలి.

55. సంపూర్ణ శరణాగతుడే భగవంతున్ని దర్శించగలడు.

56. ఆశ్రమానికి ఇంటి నుండి బయలుదేరునపుడు భగవంతున్ని ప్రార్థిస్తూ రావాలి, ఇతర విషయాలు మాట్లాడరాదు.

57. దయ చూపువాడు దైవము ఒక్కడే.

58. సాధువును గృహస్తులు పూజించాలి.

59. భక్తుడైన వానికి ఏమి ఇచ్చినా భగవంతుడు సంతోషించును.

60. ప్రతి ఒక్కరు దైవము చేతిలో కీలుబొమ్మలే.

61. మహాత్ముల బాధించువారిని మాధవుడు క్షమించడు.

62. భగవానుడే సర్వబాధలు నుండి ఉద్దరింపజేయును.

63. భక్తుడు సత్యమే జీవిత పరమావధిగా బావించి, జీవించును.

64. ఆలయ ప్రదేశాలను పరిశుభ్రముగా ఉంచుకోవాలి.

65. భగవంతునికి సమర్పించనిదే ఏదియు భుజించరాదు.

66. భక్తుని సమస్త పాపములను భగవంతుడు నాశనము చేయును.

67. భక్తుని హృదయములో కామము అనే పిశాచి ప్రవేశించ రాదు.

68. ప్రతిమను పరమాత్మగా భావించి, సేవించువాడు తప్పక పరమాత్మను చూడగలడు.

69. పూజ చేయునప్పుడు అటు ఇటు చూడరాదు.

70. పూజ చేయు సామాగ్రిని ముందుగా సమకూర్చవలెను.

71. నమ్మిన భక్తునికి భగవంతుడు సమర్పితమౌతాడు.

72. మహాత్ములారా గురువుకంటే ప్రేమమూర్తిలేరు.

73. భగవంతుని యందు అనన్య భక్తి ఉండాలి.

74. అన్నిటికన్నా ఎక్కువైనది దైవ భక్తియే.

75. నారాయణుడే నరులను రక్షించుటకు కర్త అయి ఉన్నాడు.

76. భగవంతుని కీర్తన మనస్ఫూర్తిగా చేయాలి.

77. హరి భక్తునకు అకాల మృత్యువు రాదు

78. హరియే సర్వలోకాలను పాలించు ప్రభువు.

79. రక్షించదలచిన వాడినే గురువు దండిస్తాడు.

80. భగవంతుడు ఉన్నాడని నమ్మి జీవించుము.

81. పూర్వము తెలియక చేసిన పాపాలను తొలగించేది భగవంతుడు.

82. ప్రతి ఒక్కరు భగవంతుని పూజలో పాల్గొనాలి.

83. ప్రతి ఒక్కరు భగవంతునిపై విశ్వాసం కలిగి ఉండాలి.

84. భగవంతునియందు భక్తి ఉదయించవలెనన్నా ఎన్నో జన్మల సుక్రుతము ఉండవలెను.

85. భక్తుడు ఎప్పుడు గురువుగారి పాద పద్మములనే చూడాలి.

86. దైవమును, దైవభక్తులను ఆశ్రయించవలెను.

87. జ్ఞానికి ప్రపంచమున మిక్కిలి ప్రియుడు భగవంతుడు ఒక్కడే.

88. దానం, తపస్సు, పెద్దలను సేవించడం ప్రతి ఒక్కరు అలవరుచుకోవాలి.

89. ఏ కార్యము చేయచుండినను మనుజుడు తన మనస్సును పరమాత్మయందే ఉంచవలెను.

90. పుణ్యాత్ములను దూరము చేసుకొనరాదు.

91. భక్తి భగవంతుని వద్దకు చేర్చును.

92. భగవంతుని ఆర్తితో ధ్యానించిన వెంటనే ప్రత్యక్షమగును.

93. దేవుడు కాన రాకపోవుటకు కారణం జీవుల యొక్క ప్రయత్నరాహిత్యమే.

94. భక్తి ముక్తిని ప్రసాదించును.

95. తీసుకొనే ఆహారం పవిత్రమైనది అయితే ఆలోచనలు కూడా పవిత్రమౌతాయి.

96. భక్తులు భగవద్దర్శనంతో పుణీతులగుచుందురు.

97. పవిత్ర వ్యక్తికే గురువు బోధ దొరుకుతుంది.

98. జీవుడు పుణ్యవశమున గురుబోధను గ్రహించగలరు.

99. అరిషడ్వర్గము జయించిన భక్తుల నిష్కలంక చిత్తాలలో నివసించేవాడు భగవంతుడు.

100. అహంకారమైన వ్యక్తి భక్తుడు కాలేడు.

101. జీవునకు ఉన్నట్టు జన్మ, కర్మలు భగవంతునుకి లేదు.

102. జ్ఞానికి ప్రపంచమున మిక్కిలి ప్రియుడు భగవంతుడు ఒక్కడే.

103. శ్రద్ధా భక్తితో దానము చేయాలి.

104. భగవంతుని ఆర్తితో ధ్యానించిన వెంటనే ప్రత్యక్షమగును.

105. దృఢమైన భక్తి కలిగినచో తప్పకుండా భగవంతుని దర్శింప వచ్చును.

106. సంసారము సారము లేనిది భక్తి సారమైనది.

107. తీసుకొనే ఆహారం పవిత్రమైనది అయితే ఆలోచనలు కూడా పవిత్రమౌతాయి.

## ధర్మం

1. చెడునడత అనేది సజ్జనులను, దుర్జనులను, ఇరువురను కష్టపెడుతుంది.
2. పరబ్రహ్మ తత్వం సాటిలేనిది, పోల్చి చెప్పడానికి వీలు లేనిది.
3. శరీరంలో పరతత్వం గుప్తమై ఉన్నది.

4. ధన సంపాదన కంటే ధర్మాన్ని సిద్ధింప చేసుకోవడం సర్వ శ్రేష్ఠము.

5. ధనం కూడబెట్టడమే ధ్యేయంగా భావించి ధర్మాన్ని లెక్క చేయకపోతే అతని ధనం నాశనం కావడమే కాక దుష్కీర్తి గలవాడై నరకప్రాప్తి పొందుతాడు.

6. ఆశను చంపుకొన్నవాడు సుఖపడతాడు.

7. కాలానికి మనిషి అధీనుడేకాని, మనిషికి కాలం అధీనం కాదు.

8. ధర్మ స్వభావం కలవారికి అంతా సులభ సాధ్యమే.

9. నరుడు మాటలలో, మనస్సులో, పనిలో పరిశుభ్రతను పాటిస్తే కోరికలు సన్నగిల్లి అంతరించిపోతాయి.

10. ఆశ్రమానికి పోవాలని దృఢ సంకల్పం ఉంటే ఆచ్యుతుడే తీసుకొనిపోతాడు.

11. మన కష్టార్జితమును దైవ కార్యాలకు సమర్పించాలి.

12. ధనం, ధాన్యం, పశువులు, భార్య, పుత్రులు మొదలైన జనసమూహపు ఒత్తిడిలో తగులుకొని చిత్తం వ్యాకులత్వం చెందితే మోక్ష మార్గం త్రొక్కరానిదై పోతుంది.

13. పవిత్ర కార్యాలతో శరీరం శోభావహమవుతుంది.

14. పాపకారణమైన దుష్టకార్యాలు చేసి శ్రేయస్సు పొందాలని కోరటం ఏ విధంగా ఆలోచించినా మురికి నీటిలో స్నానం చేయటం వంటిది.

15. మాటలాడకుండా ఉండుట కంటే ధర్మాన్ని మాట్లాడటం శ్రేష్ఠం.

16. దాన గుణము కలవాడిని సర్వులూ ఆశ్రయిస్తారు.

17. ఎదుట వారికి ఏమి చేస్తావో అది తిరిగి నీకే చెందుతుంది.

18. ఈ నాడు నీవు అనుభవిస్తున్నది నిన్న నీవు చేసుకొన్నదే.

19. ఆశ వల్ల వచ్చేది దుఃఖము, ఆశను వదిలితే వచ్చేది సుఖము.

20. విషయాభిలాషతో ధనాశతో నిండిన మనస్సు గల మానవుడిని అడవిలో గొర్రెను అపహరించే బెబ్బులి మాదిరి మృత్యువు తన వెంట కొనిపోతుంది.

21. యజ్ఞాలను నిర్వహించడంలోను, వేదాధ్యయనంలోను, ఆచారంలోను, శ్రద్ధ ఎవరికి నశించకుండా ఉంటుందో అట్టి వారి ఆచరణ ధర్మసూక్ష్మము.

22. అహింస, దానం, సత్యం, కోపరాహిత్యం అనేవి ఉత్తమ ధర్మాలు. ఈ గుణాలు ధర్మానికి పరమావధులు.

23. వెనుకటి జన్మయందు అహింసయందు ఆసక్తి కలిగి ఉంటే, ఈ జన్మలో దీర్ఘాయుష్మంతుడు అవుతాడు.

24. సత్యవ్రత పరాయణులు ఎప్పుడూ ధర్మాన్నే స్వీకరిస్తారు.

25. శ్రేష్ఠమైన ధర్మ మార్గాన్ని అనుసరించిన వాడే శ్రేష్ఠుడు.

26. మధురమైన ఫలాలనిచ్చే చెట్లను ఎట్లా అయితే పోషిస్తావో అట్లే ధర్మాన్ని అనుసరించాలి.

27. ఎలుకలను మ్రింగు పిల్లి వేచి ఉన్నట్లు మృత్యువు జీవితమును కబలించి వేయుచున్నది.

28. ధర్మము అతిసూక్ష్మమైనది.

29. భగవత్కథా శ్రవణము నందు ఆసక్తి లేనివాడు ధర్మమును ఎంతగా అనుష్ఠించిననూ మోక్షమును పొందలేడు.

30. పదుగురిలో తలవంచుకొని నిలబడే కార్యములు చేయ రాదు.

31. ఇంటి గడప వద్దకు వచ్చినవాడు ఎవడైనను అతనికి నమస్కరించవలెను.

32. దీపము ఉన్నపుడే ఇంటిని చక్కబెట్టుకోవాలి.

33. ఎవరైనా ఆపదలో ఉన్నచో సహాయము చేయు గుణము కలిగి ఉండాలి

34. దీపము చేత చీకటిలోని వస్తువు కనిపించునట్లు తన నడవడికచే ధర్మము తెలియును.

35. మంచి పనులు చేయుటవలన సంపద కల్గును.

36. ఆలయాలలో, ఆశ్రమాలలో ఉండువారు వినయ శీలులై ఉండాలి.

37. దైవము ప్రసాదించిన ద్రవ్యముతో తృప్తి చెందుము.

38. దానము చేయు బుద్ధి ధనికునికి కలుగనిచో అతని ద్రవ్యము పాపపు ద్రవ్యమని గుర్తించుకొనుము.

39. మనకున్న దానిని ఇతరులతో పంచుకోవాలి.

40. అప్పు చేయడం మొదటి తప్పు.

41. మనిషి భయపడాల్సింది ఒక్క పాపమునకే.

42. వాక్కును భూషణంగా ఉపయోగించాలి, వాక్కును దూషణకు ప్రయోగించరాదు.

43. ప్రతి వ్యక్తి ఒకనాటికి త్యాగి కావలసిందే.

44. ప్రతి వ్యక్తి ఒకనాటికి సమస్తమును విడువవలసిందే.
45. సంపద కన్నా సంస్కారము గొప్పది.
46. పాపము చేయువారి సంసర్గము పాపమునే పంచి పెట్టును.
47. ధర్మము అమృతము వంటిది.
48. అధర్మము విషము వంటిది.
49. ధర్మమును ఆచరించడం వల్ల సుఖము, అధర్మమును ఆచరించడం వల్ల దుఃఖము కలుగుతున్నవి.
50. ధర్మము ద్వారానే మనస్సు శాంతించుచున్నది.
51. ధర్మము ద్వారానే జీవుడు పరిశుద్ధుడు అగుచున్నాడు.
52. ధర్మానికి మించిన బంధువు లేడు, ధర్మానికి మించిన ధనము లేదు.
53. నిశ్చలమైన చిత్తసుద్ధితో తపస్సు, ధర్మశాస్త్రాల శ్రవణం, స్నానం, దానం, మంత్రజపం, దైవారాధన యధావిధిగా ఆచరిస్తుంటే ధర్మం సంప్రాప్తిస్తుంది.
54. ఇతరుల సొమ్మును వాంక్షించువాడు గాడిదై పుట్టును.
55. తన కష్టార్జితం తాను భుజించాలి, ఇతరులకు పెట్టాలి.

56. ఎవరైనా ఆపదలో ఉన్నచో సహాయము చేయు గుణము కలిగి ఉండాలి.

57. పాపము మనిషి తేజస్సును నశింప చేయును.

58. గుణములు యోగ ధర్మం కంటే మిక్కుటమైనది మరియొకటి లేదు.

59. భక్తి లేని వాని ఇంట భుజింపరాదు.

60. దానం, తపస్సు, పెద్దలను సేవించడం ప్రతి ఒక్కరు అలవరుచుకోవాలి.

61. క్రోధరహితుడై ఉండాలి.

62. దుర్జన సావాసము బుద్ధిని పాడుచేయును.

63. అహంకారమును త్యజించవలెను.

64. మంచి పనులు చేయుటవలన సంపద కల్గును.

65. ధర్మమునకు హాని చేయు వాడు ధర్మము చేతనే హతుడు అగును.

# గురుశిష్యులు

1. మహాత్ముల దగ్గరకు మనం ఎందుకు పోతాం? పాపములు కడుక్కోవడానికే.
2. భూమి మీద తత్వవేత్త అరుదుగా లభిస్తాడు.
3. గురువు సకల జగత్తులకు నిత్యసాక్షిగా ఉన్నవాడు, సర్వలోకాలకు శుభాలు కలిగించే స్వరూపం కలవాడు, తాను నియమం వీడక భక్తితో ఆరాధించే వారికి సంసార విముక్తి కలిగించ వలననే అభిలాష కలవాడు.
4. గురువు పట్ల శిష్యుడు ఎంత ఒదిగితే అంత ఎదుగుతాడు.
5. గురువు నిర్మల హృదయుడు, నిత్యం సంతోషంగా ఉంటాడు.
6. గురువుగారి పవిత్ర హృదయంలో ఎవరైతే గుర్తుకు వస్తాడో వాడే అదృష్టవంతుడు. వాని జన్మమే జన్మం.
7. జననమరణ భయం లేకుండా చేసే పాదపద్మాలు కలవాడు గురువు.

8. దేవుడంటే ఒక వ్యక్తి కాదు మహాశక్తి.

9. నిన్ను (గురువును) స్మరించే వారి కోరికలు ఫలింప చేస్తావు.

10. చెవులు మహాపవిత్రమైనవి కావున, బంగారు కమ్మలు పెట్టుకుంటారు.

11. ఆశ్రయించిన వారి పాపాలను హరించేవాడు గురువు.

12. గురువును దర్శించినవాడు అన్నివిధములుగా బాగు పడతాడు.

13. సందేహ నివృత్తి సద్గురువు వల్ల జరుగుతుంది. ఇతరము వల్ల జరగదు.

14. గురువు అనుగ్రహమునకు నోచుకోని వారు ఎన్ని గ్రంథములు చదివినను జ్ఞానము పొందలేరు.

15. పాపములను పోగొట్టుకొనిన వాడు గురువు. పాపములను పోగొట్టుకొనుటకు యత్నించువాడు శిష్యుడు.

16. గురు భక్తితో పాటు సమర్పణ భావం కూడా ఉండాలి.
17. శ్రవణము నందు అకుంఠితమైన శ్రద్ధ కలిగి ఉండవలెను.
18. గురువు యొక్క కృప లేనిదే సాధకుని మనస్సు నిర్వికల్ప స్థితిని పొందజాలదు.
19. ఆవేశ పరుడైన శిష్యుడు. ఆత్మానుభవము కల్గిన ఆచార్యుని ఆంతర్యాన్ని అర్థం చేసుకొనలేడు.
20. గురుబోధ నిజముగా అవగతమైనచో అట్టివారిలో మోహజాడ్యములు, అహంకార మౌడ్యములు తలెత్తవు.
21. భక్తితో చేసిన పని ఎప్పుడూ వృధా కాదు.
22. అదృష్టవంతుడైన అధికారికి ఆత్మ విధుడైన ఆచార్యుడు లభించును.
23. సద్గురువు లభించిన పిదప కూడా సంశయములలో చరించే వానికి సద్గతి లేదు.
24. గురువును పరమాత్మగా భావించాలి. గురువు మనస్సు కష్ట పెట్టరాదు.

25. గురువును ఆజ్ఞను రెండవసారి గ్రహించే పరిస్థితి కలుగరాదు.

26. గురువు యొక్క సేవలో తృప్తి చెందవలెను.

27. గురువు అనుగ్రహముతో సర్వమూ లభించుననెడి దృఢ విశ్వాసము కలిగి యుండవలెను.

28. మేడ ఎక్కుటకు మెట్లవలే మోక్షమునకు మార్గము గురుదేవుని దర్శించుట ద్వారా తెలుసుకుంటారు.

29. అర్హతగల వానిని గురువు సంకల్పించుకొనును, అప్పుడే శిష్యుడు గురువును చేరగలడు.

30. సత్పురుషులను ఎప్పుడు దూరం చేసుకోకూడదు.

31. భగవంతునికి దగ్గరైన వాడు అందరిచేత గౌరవింప బడును.

32. వినయము, విధేయత, ప్రేమ కలిగిన వాడిని సత్పురుషులు గౌరవింతురు.

33. మహాత్ముని మనస్సులో నిలుప కలిగినవాడు తప్పక పరమాత్మను చూడగలడు.

34. ఆశ్రమము సాధనాలయము.

35. పవిత్ర వ్యక్తికే గురువు బోధ దొరుకుతుంది.

36. గురుదేవుని హృదయమును పరవశింపచేయు వాడే నిజమైన శిష్యుడు.

37. ఐశ్వర్య గర్వముచే ఆచార్యులును అవమానించినవారు దరిద్రులు అవుదురు.

38. జీవుడు పుణ్యవశమున గురుబోధను గ్రహించగలరు.

39. శ్రవణము సంశయములను నివారించును.

40. శిష్యుడు గురువును తృప్తి నొందించిన, పరమాత్మ తృప్తి నొందును.

41. మహాత్ముల ద్వారానే మాధవుని తెలుసుకొనవలెను.

42. గుణాతీతమై రూపరహితమైన స్థితి ఏది కలదో అదియే గురువు.

43. సాధకుడు మితహారి అయి ఉండాలి.

44. భగవంతుని స్మరిస్తూ జీవించే అలవాటు చేసుకోవాలి.

45. సాధకుడైన వాడు సోమరిగా ఉండరాదు.

46. గురుదేవుడు చెప్పినవి శ్రద్ధగా ఆచరించాలి.

47. గురుదేవుడు తప్ప అన్యదైవము లేడు.

48. శ్రీమన్నారాయణుడే గురుడై అవతరించును.

49. గురుదేవుడే తల్లి, తండ్రి, దైవము సర్వము.

50. గురుదేవుని నమ్మి చెడినవారు లేరు.

51. గురుదేవుని నమ్మక బాగుపడినవారు లేరు.

52. గురువు యొక్క ఆంతర్యము ఎవ్వరు ఎరుగలేరు.

53. కళ్యాణ గుణాభిరాముడే గురువు.

54. గురువుకన్న ఎక్కువైన వాడు ఏ లోకములో వెతికిన లేదు.

55. భక్తుడు గురువు మీద పరమభక్తితో ఉండాలి.

56. మాహాత్ములను సేవించి విలువైన జీవితాన్ని గడుపు.

57. గురునాజ్ఞ పాలకుడైన శిష్యుడే గురువుకు మూలధనము.

58. గురువు చెంత, దైవము చెంత దర్పము పనికిరాదు.

59. గురుదేవుని దర్శనము చేతనే సకల శుభములు కలుగును.

60. ఉత్తమోత్తమ లక్షణములు గలవాడే శిష్యుడు కాగలవాడు.

61. గురుదేవుని యొక్క లేషమాత్రమైన కృపా విశేషము చేత సమస్త కర్మములన్నియు నశించును.

62. గురుదేవుడు పరమప్రేమను చూపిస్తారు.

63. గురువుకు శిష్యుడు ఎంత వినయం కలిగి ఉంటాడో గురువుకు అతనిపై అంత ప్రీతి కలిగించును.

64. గురువును దర్శించినవాడు అన్ని విధములుగా బాగు పడతాడు.

65. ఆశ్రయించిన వారి పాపాలను హరించేవాడు గురువు.

66. సత్యము బలీయమైనది. సత్యచరితులైన దివ్యాత్ముల ఎదుట ఎవరైననూ తలవంచక తప్పదు.

67. చెప్పక చేయువాడు శ్రేష్టుడు.

68. బాధలు కలిగినప్పుడు పెద్దలను ఆశ్రయించిన వారికి సుఖము చేకూరును.

69. యతులను సేవించనిదే మతులు బాగుపడవు.

70. గురుదేవుడు నుదటరాత తుడిచి రాయగలడు.

71. గురుదేవుడు అభయప్రధాత.

72. గురు సానిధ్యమునకు వచ్చునప్పుడు, వెళ్ళునప్పుడు శిరస్సు వంచి నమస్కరించాలి.